"క్రిష్ణమూర్తిని పెళ్ళిచేసుకోమని అ
వుటగా" సరళ కంఠంలో కూరప
అన్నది వదిన విజయలక్ష్మి.

చివాలున తలెత్తి వదిన కేసి చూ
సరళ. ఆమె ముఖంలో భయం, ఆశ్చ
తొంగిచూశాయి. విజయలక్ష్మి సూటిగా
కళ్ళలోకి చూస్తోంది. వదిన ముఖంలోకి చ
ధైర్యంలేక తలదించుకుంది సరళ.

'తను క్రిష్ణమూర్తిని పెళ్ళిచేసుకొమ్మని
గిన విషయం వదిన కెట్లా తెలిసింది?
అతనిని అడిగేటప్పుడు ఇంట్లో ఎవ్వరూ
అన్నయ్యా, వదిన తెలిసిన వారింటికి వెళ్ళ
పక్కభాగంలో అద్దెకున్నవారు కూడా
రెండురోజుల క్రితమే బంధువుల ఇం
పెళ్ళికి వెళ్ళారు. ఎవ్వరూ చెప్పకుండా వ
ఎట్లా తెలిసింది ఈ విషయం? ఒకవే
మూర్తే చెప్పారేమో! ఛీ... అతను ఎం
చెబుతాడు!'

సరళ మనసులోని అనుమానాన్ని గ్ర
చినట్లు అన్నది విజయలక్ష్మి. "ఉద
మార్కెట్లో మీ అన్నయ్యకు కనిపించి చె
డుట క్రిష్ణమూర్తి నువ్విట్లా అడిగావని. వం
తలవొంచుకుంటూ ఇంటికి వచ్చారు అం
ఆయనకెంత అవమానం నువ్విట్లా అ
వంటే!"

విజయలక్ష్మి మాటలు నమ్మలేకపోయి
సరళ. 'క్రిష్ణమూర్తి చెప్పాడా!! ఊహుం
అతను చెప్పివుండడు. అతను ఎందుకు
తాడు తనిట్లా అడిగిందని? అసలు అత
తనిట్లా అడగటానికి కారణం. మె
వారిని చెప్తులా ఎన్నిరోజులు ఇట్లా—
విధంగా వుంటావు సరళా? నీలో కోరి
లేవా? నీకు మాత్రం పెళ్ళిచేసుకోవా
వుండదా? నీ ఈడు అమ్మాయిలను చూ
హాయిగా పెళ్ళిచేసుకుని భర్తలతో ఎలా సం
రాలు చేస్తున్నారో. ఎట్లా సుఖపడుతున్నా
నువ్వు మాత్రం ఇలా ఎందుకు వుండ
పెళ్ళి చేసుకోరాదూ' అని అడిగేవాడు.

ఇంకా ఎన్నో ఊహలను తనలో కలి
చాడు.

'నీ చేతులకు ఎర్రనిగాజులు బాగుంటా
'నీ ముఖానికి దోసగింజంత తిలకం బొ
ఎంతో అందాన్నిస్తుంది'—

'నువ్వు మల్లెపూలు పెట్టుకుంటే ఎం



# మీలాంటివేను

ఉలాపు రవిశంకర్

సుధాకర్

బావుంటావో'—

'మొన్న మా ఆఫీసులో టైపిస్టు మబ్బు రంగుమీద చిలకాకు పచ్చరంగు సన్నాబన్న చీరకట్టుకు వచ్చింది. ఆ చీర ఎంత బావుం దనుకున్నావ్? కాని ఆమెకు అసలు నొప్ప లేదు! ఆమె నల్లగా వుంటుంది, ఆ చీర నువ్వు కట్టుకుంటే ఎంత అందంగా వుంటుందో'—

'ఈ మధ్య ఒక హిందీ పిక్చరు చూశాను. అందులో హీరోయిన్ అచ్చు నీలాగే వుంటుంది. నీకు వున్నట్లే బుగ్గమీద పుట్టు మచ్చకూడా వుంది. సినిమా చూస్తున్నంత సేపూ నువ్వే గుర్తుకు వచ్చావు'—

'ఇలాంటివే ఎన్నో—ఊహలను తనలో కలిగించాడు క్రిష్ణమూర్తి. అతని మాటలలోని ఆంతర్యాన్ని తను గ్రహించింది. అతనికి తనంటే ఇష్టమని-తనని పెళ్ళి చేసుకోవాలనే ఊహ అతనిలో వుందని అనుకుంది. కాని ఎన్నిరోజులు గడిచిపోతున్నా అతను ఆ ప్రస్తావన తీసుకురాలేదు. తనని పెళ్ళిచేసుకోవాలని వుందని సూటిగా తనతో చెప్పలేదు. చెప్పలేక పోతున్నాడేమో అనుకున్నది తను. కొందరు మనుషులు అంతే. తమ మనసులోని విషయాన్ని సూటిగా ఎదుటివారికి చెప్పలేరు. చివరికి తనే అడుగుదామనే నిశ్చయానికి వచ్చినా అంత సూటిగా తనని పెళ్ళిచేసుకొమ్మని అడగలేకపోయింది. అభిమానం అడ్డువచ్చింది. అలా అడిగితే తను అతని దృష్టిలో చులకన అవుతుందేమోనని భయం. ఇలా భయపడి ఎన్నాళ్ళని ఊరుకోగలదు? అందుకే నిన్న సాహసించింది. నిన్న మధ్యాహ్నం వరండాలో కూర్చుని నవల చదువుతూంటే వచ్చాడు క్రిష్ణమూర్తి. అన్నయ్యా, వదినా లేదని చెప్పింది. అయినా తిరిగి వెళ్ళకుండా లోపలికి



వచ్చి కూర్చున్నాడు. ఏవో కబుర్లు మొదలు పెట్టాడు. ఇంతకంటే మంచి అవకాశం రాదనిపించింది. తడబడుతూ ఎట్లాగో అడిగింది తనని పెళ్లిచేసుకొమ్మని. అలా అడిగిన తర్వాత అతని ముఖంలోకి చూడలేక పోయింది. సిగ్గనిపించింది. నిముషం మౌనం తర్వాత "నన్ను ఆలోచించుకోనీ" అని వెళ్లిపోయాడతను. అతని మాటలో తనిలా అడిగినందుకు అవహేళన లేదు. అటువంటి క్రిష్ణమూర్తి అన్నయ్యతో ఎందుకు చెబుతాడు తనిలా అడిగిందని?'

"క్రిష్ణమూర్తి ఎందుకు చెబుతాడనికదూ నీ అనుమానం? నీకు తెలీదు సరళా. మగవాళ్ళ మెంటాల్టీ గురించి నాకు బాగా తెల్సు. ఆడది ఒక మెట్టు కిందికి దిగి మాట్లాడితే తామేదో హీరోలయినట్లు, ఆ ఆడదానికి తామే దిక్కయినట్లు ఫీలవుతారు. ఫల్నానా అమ్మాయి తమనిలా అడిగిందని ఆ అమ్మాయి అలా అడగటానికి కారణం తమ గొప్పతనమేనని అందరికీ గొప్పగా చెప్పుకుంటారు. క్రిష్ణమూర్తి కూడా అందరిలాంటి మగాడే. అయినా అతను నిన్ను చేసుకుంటాడని ఎట్లా అనుకున్నావు? అతను లక్షణంగా ఉద్యోగం చేస్తున్నాడు. నెలకు నాలుగువందలు సంపాదిస్తున్నాడు. పదివేలదాకా కట్నమిచ్చి పిల్లనిస్తారు అతనికి. అంతకట్నాన్ని వదులుకుని ఏదో ఆదర్శానికి పోయి నిన్ను చేసుకుంటాడని నేనుఅనుకోను. మరి నువ్వెలా అనుకుంటున్నావో, అతనికి నీ మీద ప్రేమలేదు. చిన్నతనంలో మొగుడు పోయిన ఆడదానిమీద ప్రేమకంటే జాలి ఎక్కువ చూపిస్తోంది ఈ లోకం. క్రిష్ణమూర్తికి నీమీద వున్నది ఆ జాలి భావమే" కంచంలో చెయ్యి కడుగుతూ అన్నది విజయలక్ష్మి.

'మరీ వదిన ఇట్లా మాట్లాడుతుందేం? క్రిష్ణమూర్తికి తనమీద ప్రేమ లేదూ? జాలి వుందా? ప్రేమ లేకపోతే 'నిన్ను రోజుకు ఒక్కసారికూడా చూడకుండా వుండలేను సరళా .... రెండురోజులు నిన్ను చూడకపోతే పిచ్చెత్తినట్లుంటుంది. నన్ను చూడకపోతే నీక్కూడా ఇట్లాగే అనిపిస్తుందా సరళా' అని తన కళ్లలోకి ఆశగా చూస్తూ ఎందుకు అడుగుతాడు?'

తనుకూడా చెయ్యి కడిగి వదిన కంచంలో తన కంచాన్ని పడేసి పెరట్లోకి తీసుకు వెళ్లింది సరళ.

విజయలక్ష్మి అంతటితో సరళను వదల లేదు. "అయినా నువ్వింత తొందర పడతా వనుకోలేదు సరళా" అన్నది.

ఆ మాట ములుకులా గుచ్చుకుంది సరళ హృదయానికి.

'తొందర పడ్డది తనా? కాదు, తనుకాదు. తన తండ్రి. సంవత్సరాడకముందే ఆడపిల్లకు పెళ్ళిచేసే ఆచారం తన వంశపారంపర్యంగా వస్తున్నదని పెళ్ళికీ, తద్దినానికీ భేదం తెలియని వయసులో తన పెళ్ళి చేశాడు. పెళ్ళయిన ఏడాదికే ఆయన పోయారు. ఆయన పోయారని తెల్సినపుడు తనకు ఏడుపుకూడా రాలేదు. రావును. ఎట్లా వస్తుంది? ఆ వయసులో వివాహబంధమంటే ఏం తెలుసునని? ఇక తను గాజులు వేసుకోటానికి వీల్లేదని, బొట్టు పెట్టకూడదని, పూలు పెట్టుకుంటే తప్పు అని అందరూ అన్నప్పుడు తనకు ఏడుపు వచ్చింది. ఆయన పోతే తను ఎందుకు బొట్టుపెట్టుకోకూడదని అడిగింది. 'తప్పు అలా అనకూడదని' తన నోరు మూయించారు పెద్దలు. కుమిలి కుమిలి ఏడ్చింది. అయినా తన మొర ఎవరూ ఆలకించలేదు. అప్పటికీ తను ఎవరూ చూడకుండా బొట్టుపెట్టుకుని, గాజులు వేసుకుని తన అందాన్ని ఒకటికి పదిసార్లు అద్దంలో చూసుకునేది. ఒకసారి ఈ విషయం నాన్నకు ఎలాగో తెల్సింది. అంతే.తనను చావబాదాడు. వెక్కి వెక్కి ఏడ్చింది. అయినా ఆయన జాలి పడలేదు. ఆయన నిప్పుని కడుక్కునే మనిషి. అంత ఆచారం ఆయనిది. ఆ చిన్నవయసులో తన కోరికలను అట్లా బలవంతాన సమాధులు కట్టించారు. తర్వాత చాలామంది నాన్నతో చెప్పారు మళ్ళీ తన పెళ్ళి చెయ్యమని అలా చెప్పిన వారిమీద నాన్న కస్సుమని ఇంతెత్తున లేచాడు. వారు మళ్ళీ నోరెత్తలేదు. ఆ తర్వాత ఆయనకు పక్షవాతం వచ్చింది. చెయ్యీ కాలూ పడిపోయిన నాన్నను పెద్దన్నయ్య తన దగరకు తీసుకువెళ్లాడు. తను ఒక్కర్తే మిగిలింది. ఏకాకియైన తనను చిన్నన్నయ్య తీసుకొచ్చాడు అన్నయ్యకు తనమీద ప్రేమ వుంది. కాని తన బ్రతుకును బాగుచేసేటంతటి ప్రేమ లేదు. తన మీదకంటే రేపు పుట్టబోయే పిల్లల భవిష్యత్తు మీదే ప్రేమ ఎక్కువ. అందుకే మనసులో తనకు పెళ్లి చేయాలనే తలంపు వున్నా, తన విధవబ్రతుకుమీద జాలివున్నా కట్నమివ్వాల్సొస్తుందని పెళ్ళి ప్రయత్నాలేవీ చెయ్యకుండా కుటుంబానికి సరిపోను మిగిలినడబ్బును బ్యాంకులో వేస్తున్నాడు తన పిల్లల భవిష్యత్తు కోసం. రేపు వారు పెద్దపెద్ద చదువులు చదవాలిట. ఆడపిల్లలకు ఎక్కువ కట్నాలిచ్చి బాగా వున్నవారి కిచ్చి పెళ్ళిచెయ్యాలిట.

క్రమేణా వయసు పెరుగుతున్న కొద్ది
తనకూ అర్థమైంది తను ఎటువంటి [ ] కు
గడుపుతున్నదీ. అణచివుంచిన కోరి [ ]న్నీ
తిరిగి తలెత్తడం మొదలుపెట్టాయి. వ [ ]కేం
తెలుసు తన మొగుడుపోయిన ఆడదని. [ ]న్ని
కట్టుబాట్లకు తలవంచి బ్రతుకుతున్నదని [ ]వి
తనను వేధించటం మొదలుపెట్టాయి. తల
నిండా పూలు పెట్టుకోవాలని, రంగుర [ ]ల
మట్టిగాజులు వేసుకుని అందమైన చీరక [ ]ని
అందరిలా హుషారుగా నవ్వుతూ తిర [ ]ని.
అలా చెలరేగే కోరికలని ఎన్నాళ్ళని [ ]మి
వుంచగలదు? ఒకవేళ అణచివేద్దామన్నా తన
చుట్టూవున్న వారిని చూస్తుంటే ఎట్లా [ ]ధ్య
మవుతుంది? వదిన కళ్ళనిండుగా కాటుక [ ]ట్టు
కుని కంటి చివరకొనలు తీరుస్తుంది. వా [ ]జడ
వేసుకుని, తలనిండా పూలుపెట్టుకుని అం [ ]గా
అలంకరించుకుంటే 'ఇప్పుడు ను [ ]ట్లా
వున్నావో తెలుసా? ఊర్వశిలా వున్నావు అని
వదిన బుగ్గలమీద ముద్దుపెట్టుకుం [ ]డు
అన్నయ్య. చిలిపిగా నవ్వుతూంది [ ]న.
అలా నవ్వుతున్న వదినను మృదువుగా తన
బాహుబంధాల్లోకి లాక్కుంటాడు. ఇలా [ ]న్ని
సార్లో చూసింది వారిద్దర్నీ తను. అట్లా చ [ ]స్తూ
తన కోరికలను ఎలా మరిచిపోగలదు? [ ]టిని
ఎలా అణచివేయగలదు? ఏం? తనకు మ [ ]త్రం
అలా అందంగా అలంకరించుకో [ ]లని
వుండదూ? తనూ పెళ్ళి చేసుకుని భర్త [ ]లో
అలా వాలిపోవాలనిపించదూ? తనకూ; వ [ ]కూ
వయసులో ఎంత తేడా వున్నదని వదిన తన
కంటే ఒకటి రెండేళ్లు పెద్దదేమో! ఆమె [ ]న్న
కోరికలన్నీ తనకూ వుంటాయని, తనూ [ ]మె
లాంటి ఆడదని ఎందుకు అనుకోదు? [ ]లు
ఆ ఆలోచన వదినకు రాదా? పైగా [ ]ను
తొందరపడ్డావంటుందా?' కదిగిన కం [ ]లను
స్టాండులో వదేసి చేతి తడిని చీరకొ [ ]కు
తుడుచుకుంటూ తన గదిలోకి వెళ్ళింది [ ]రళ.


వక్కపొడి నములుతూ సరళ వెను [ ]గది
లోకి వచ్చింది విజయలక్ష్మి.

కిటికీలోనించి బయటకు చూస్తున్న [ ]రళ
అలికిడి విని వెనక్కి తిరిగింది.

తను మంచంమీద కూర్చుంటూ "క [ ]ర్చో
సరళా" అన్నది విజయలక్ష్మి.

కూర్చుంది సరళ.

"తొందరపడ్డావన్నానని బాధపడుతు [ ]న్నవు




"తల్లీ కౌంటర్సన్నీ అయిపోయాయా ఇంకేమైనా ఉన్నాయా?"

కదూ" సరళ కళ్ళలోకి చూస్తూ అడిగింది విజయలక్ష్మి.

'అవును, ఎందుకు బాధపడదూ? తనలాంటి మరో ఆడదాని హృదయాన్ని అర్థం చేసుకోకుండా 'నువ్వు తొందర పడ్డావంటే' తను బాధపడదూ.... మనుషులు తమ సుఖాన్ని సంతోషాన్ని, కోరికలను తప్పించి ఎదుటి వ్యక్తి కష్టసుఖాలను గురించి తమకేమీ తెలియనట్లు ఎలా నటిస్తారో.... అలా నటించటానికి ఎట్లా మనసొప్పుతుందో.... ఛీ.... ఏం మనుషులు వీళ్లు?'

మౌనంగా కూర్చుంది సరళ.

ఆ గదిలో నిశ్శబ్దం తాండవిస్తోంది.

ఎవరికి వారే ఇద్దరూ ఆలోచిస్తున్నారు. ఒకరి ఆలోచనలు మరొకరి గురించి.


'ఆడదై వుండి పరాయి మగవాడిని నన్ను పెళ్ళి చేసుకోవూ' అని ఎట్లా అడగగల్గింది సరళ. అభిమానం అడ్డురాలేదూ?'

'ఎటువంటి పరిస్థితిల్లో తనిలా అడిగిందో సాటిఆడదై వుండి అమాత్రం అర్థం చేసుకోలేదు వదిన.

"మా పిన్నికూతురు లలిత తెలుసుగదూ" సరళను అడగింది విజయలక్ష్మి.

తెలుసన్నట్లు చూసింది సరళ వదినవైపు.

"దానికి నీకంటే తక్కువ వయసులోనే పెళ్ళిచేశాడు బాబాయి. పెళ్లయిన నాలుగు నెలలు నిండకముందే దాని మొగుడు ఏదో ప్రమాదంలో పోయాడు. ఆ రోజునించి అది అట్లాగే వుంది. అది నీకంటే ఒక యేడు పెద్దదికూడా. దానికీ ఒక అన్నయ్య వున్నాడు. దాని అన్నయ్య స్నేహితులు ఎంతోమంది దానింటికి రోజూ వస్తూవుంటారు. అయినా అది ఏ రోజూ ఎవరితోనూ మాట్లాడదు. వారి వైపు కన్నెత్తికూడా చూడదు. ఎప్పుడూ తన గది దాటి బయటకు రాదు. ఎవ్వరితోటీ ఎక్కువగా మాట్లాడదు. చాలామంది దగ్గరి బంధువులు, స్నేహితులు బాబాయితో చెప్పి చూశారు. "అభం శుభం ఎరుగని వయసులో దాని పెళ్ళిచేశావ్. మొగుడు పోయాడు. చిన్న పిల్లే కదా ...దానికేం ఈడు మించిపోయిందని జీవితంలో అదేం అనుభవించిందని. ఎందుకు దాని జీవితాన్నలా నాశనం చేస్తావ్? దానికి మళ్లీ పెళ్ళి చెయ్యి" అన్నారు. ఆయన వారి మాటలు వినలేదు. "ఆడదానికి జీవితంలో ఒకసారే తాళి కట్టించుకునే అర్హత వుంది. ఒకసారి ఆ అర్హత కోల్పోయాక ఇక దాని జీవితం బండలు మోసినట్లే. మళ్ళీ దానికి పెళ్ళి చెయ్యటం పాపం మూటకట్టుకున్నట్లే అవుతుంది. అది అట్లా బ్రతకాల్సిందే" అని ఊరుకున్నాడు. అదికూడా మళ్ళీ తనకు పెళ్ళి చెయ్యమని ఎవ్వరితోనూ అనలేదు. నీలా తనని పెళ్ళి చేసుకోమని సిగ్గువిడిచి ఎవరినీ అడగలేదు. ఏం? అది నీలా ఎందుకు అడగలేకపోయింది? నీలాగే అదికూడా ఉప్పుకారం




తింటోందిగా. దానికీ కోరికలుంటాయిగా నీకున్నట్లే.... మరి ఎందుకు అడగలేకపోయింది తనకి పెళ్ళి చేయ్యమని మళ్లీ. నీపాటిధైర్యం లేక కాదు. మంచిచెడ్డలు దానికి తెల్సు. జీవితంలో ఆడదానికి ఒక్కసారే పెళ్ళి జరుగుతుందని దానికి తెల్సు. అందుకే అది నోరెత్త లేదు. అందుకే అన్ని విషయాల్లో నీతో సమానమైన లలిత అట్లా బ్రతుకుతుంటే నువ్విట్లా ఎట్లా అడిగావో తల్చుకుంటే నాకు భలే ఆశ్చర్యంగా వుంది సరళా'' ఇంకా ఏదో చెప్ప బోతుంది విజయలక్ష్మి.

ఇంతలో ఎవరో వీధి తలుపు తట్టిన చప్పుడయింది.

లేచి గదిలోనించి బయటకువెళ్లింది విజయలక్ష్మి. వదినవెనుకే బయటకు వచ్చింది సరళ.

తలుపు తీసింది విజయలక్ష్మి.

ఎదురుగా—

ఇరవైయేళ్లుంటాయేమో! ఎర్రగా వుంది. సన్నని ముక్కు-పెద్దపెద్ద కళ్లు-కళ్ళ నిండుగా కాటుక-నుదిటిమీద ఎర్రని గుండ్రటి తిలకం బొట్టు—బుజంమీదకు పడుతున్న పొడుగాటి వాలుజడ—జడలో తురుముకున్న పూలచెండు. పూలపూల ఎర్రని వాయిలు చీర-ఆకుపచ్చ రంగు జాకెట్టు-మెడలో నల్లపూసల గొలుసు-చేతులకు ఎర్రని మట్టిగాజులు-ఆమె పక్కనే ఒకతను నిల్చుని వున్నాడు.

చామనచాయలో వున్నాడు-చిన్న చిన్న కళ్లు-పొడుగ్గా వున్న ముక్కు-చిన్న నోరు-సన్నని మీసాలు-పక్క పాపిడితీసి దువ్విన క్రాపు-బూడిదరంగు పాంటు-నిలువు గీతల టెర్లిన్ షర్టు-లావుగా, పొడుగ్గా వున్నాడతను.

''లలితా'' అతి కష్టంమీద అనగలిగింది విజయలక్ష్మి స్థాణువులా వాకిలికి అడ్డుగా నిల్చుని.

''లోపలికి పద అక్కా''అని విజయలక్ష్మిని తప్పుకుని లోపలకు నడిచింది లలిత. ఆమె వెనుకే అతనూ—

వరండాలో రెండు కుర్చీలు వేసివున్నాయి

''ఆ కుర్చీలో కూర్చోండి'' అని అతనికి చెప్పి ''రా అక్కా'' అని విజయలక్ష్మిని తీసుకుని లోపలకు నడిచింది లలిత.

విజయలక్ష్మికి అంతా అయోమయంగా వుంది.

లలిత ఏమిటి ఇట్లా తయారయింది? అతనెవరు??

ఇద్దరూ సరళ గదిలోకి వచ్చారు.

సరళ గది బయట నిల్చునివుంది.

''ఏమిటి లలితా ఈ వేషం? ఈ గాజులు వేసుకోటం ఏమిటి? ఈ బొట్టేమిటి? వాలుజడ-మల్లెపూలు-అతనెవరు?-నీ మెడలో నల్లపూసల గొలుసేమిటి-ఆ మంగళసూత్రం!?.'

''కంగారు పడకు అక్కా.... నేనేం కాని పని చెయ్యలేదు. మళ్లీ పెళ్ళి చేసుకున్నాను''

''మళ్ళీ పెళ్ళిచేసుకున్నావా?'' లలిత పెళ్ళి చేసుకున్నదంటే తను నమ్మలేనట్లుగా అడిగింది విజయలక్ష్మి.

''అవును. ఎన్నాళ్ళని ఈ విధవ బ్రతుకు బ్రతకమంటావు? ఎన్నిరోజులు కోరికలను చంపుకుని జీవచ్ఛవంలా జీవించగలను! నాన్న మనసు మారుతుందేమో మళ్ళీ పెళ్ళిచేస్తాడేమో అనుకున్నాను. కాని ఎంతమంది చెప్పినా నాన్నమనసు మారలేదు. ఆయన మనసు మారుతుందేమోనని ఆశ నాకో పోయింది. వయసుతోపాటు పెరుగుతున్న కోరికలు. ఏ క్షణానైనా కాలు జారుతానేమోనన్న భయం అనుక్షణం నన్ను వేధించింది. ఒకసారి కాలు జారితే ఏముంది? అపనిందలపాలు కావాలి. కోరికలను అదుపులో పెట్టుకోలేక పెడదారులు పట్టేకంటే మళ్ళీ పెళ్ళి చేసుకుని సంసారం చెయ్యడం మంచిది కదూ? అనుకోకుండా ఆయనతో పరిచయమయింది. ఆయన నన్ను ప్రేమించారు. పెళ్ళి చేసుకుంటానన్నారు. మా పెళ్ళికి ఇంట్లో అంగీకరించరని నాకు తెల్సు. అందుకే ఇద్దరం దైవసాన్నిధ్యంలో యేకమయ్యాం. ఎవరేమనుకుంటే నాకేం అక్కా నా బ్రతుకు కుదుటపడింది. మోడువారిన నా జీవితంలో వసంతం విరిసింది''ఇంకా చెప్పుకు పోతుంది లలిత.

విజయలక్ష్మికి లలిత చెప్పేవేవీ వినపడటం లేదు.

''లలితా! ఎంతదానివయ్యావు?! నువ్వు పెద్దలమాటకు విలువిస్తావని, మంచి చెడులు తెల్సినదానివని అనుకున్నాను. కాని నువ్విలాంటి దానివనుకోలేదు లలితా. నువ్విలా లేచిపోయి ఎవర్నో పెళ్ళిచేసుకుంటావని కలలో కూడా ఊహించలేదు. ఇప్పుడే నిన్నుగురించి. నీ గొప్పతనం గురించి సరళతో చెబుతున్నాను. ఇప్పుడేనువ్వు మళ్ళీ పెళ్ళిచేసుకుని భర్తతో కలిసివచ్చావా! ఇప్పుడు సరళముందు ఎట్లా తలెత్తుకోగలను? నా మాటకు సరళ విలువ ఎట్లా ఇస్తుంది నువ్వుచేసిన పని తెలుసుకున్న తర్వాత. ఏమైనా నీకంటే సరళ నయం లలితా.... సరళే నయం.''

''మళ్లీ ట్రైనుకు టైమవుతుంది. నిన్ను చూసి చాలా రోజులయిందని చూసిపోదామని వచ్చాను. వెళ్తొస్తాను అక్కా'' అని గదిలో నించి బయటకు వచ్చి అతనితో కలిసి వెళ్ళి పోయింది లలిత.

మెల్లగా గదిలోనించి బయటకు వచ్చింది విజయలక్ష్మి.

ఆమె మొహంలో నెత్తురుచుక్కలేదు. అక్కడే నిల్చున్న సరళవైపు చూసే ధైర్యం లేక తల పక్కకు తిప్పుకుంది.

''ఈ అమ్మాయేకదూ వదినా నువ్వుచెప్పిన లలిత'' అడిగింది సరళ విజయలక్ష్మిని.

విజయలక్ష్మి మాట్లాడలేదు. అవమాన భావంతో తలదించుకుంది. ★